# పుస్తక సమీక్ష

## మానవత్వం... జీవకారుణ్యం



**ఆర్.సి.కృష్ణస్వామిరాజు** కథలు మానవత్వపు పరిమళాలను వెదజల్లుతాయి. 21 కథలతో తాజాగా వెలువరించిన కథా సంపుటి 'జక్కదొన' కూడా అలాంటిదే. 'జక్కదొన' గొర్రెల కాపర్ల జీవితంతో ముడిపడింది. ప్రాణాలంటే మనుషులవి మాత్రమే కాదు.. మూగజీవాలవి కూడా అని ఈ కథ చాటుతుంది. ఎర్రమట్టి, పొట్టిగుట్టలు కథలు కూడా జీవకారుణ్యం ప్రధానంగా సాగుతాయి. మనిషి ఏ రంగంలో రాణించాలన్నా విద్యావంతుడై ఉండాలి. 'బుడబుక్కల బంగారు తల్లి', 'ఫుల్‌మీల్స్', 'గోల్కొండ చూసొద్దాం, రారండి!!' కథలు మనిషి ఎదగడానికి చదువు ఎంతో అవసరమనే విషయాన్ని వెల్లడిస్తాయి. మంచిపని కోసం ఒక్కరు ఒక్క అడుగు ముందుకు వేస్తే సమాజం వారి వెన్నంటి నిలుస్తుందని 'రైట్... రైట్', 'నగరి ముక్కు', 'తొలి అడుగు' కథలు తేటతెల్లం చేస్తాయి. 'డిపాజిట్', 'L– బోర్డు' కథల్లో నాయికలు స్త్రీలు అన్ని రంగాల్లో రాణించగలరని స్ఫూర్తినిస్తారు. 'డబ్బు పాపిష్టిది' కథలో అత్యాధునిక వసతులతో హాస్పిటల్ కట్టి అప్పులపాలై ప్రాణాల మీదికి తెచ్చుకున్న వైద్యుడి జీవితాన్ని ఆర్ద్రంగా ఆవిష్కరించారు. ఇది ధనవంతుల జీవితాల్లో రెండో పార్శ్వాన్ని కండ్లకు కడుతుంది.'అంజేరమ్మ కనుమ' బైక్‌లు నడిపేవాళ్లు హెల్మెట్ తప్పకుండా ధరించాలనే సందేశాన్ని ఇస్తుంది. 'జక్కదొన' కథల నేపథ్యం చాలావరకు తిరుపతి, పుత్తూరు పరిసర ప్రాంతాలే అయినప్పటికీ, ఇవి అన్ని ప్రాంతాల వారికీ దయ, కరుణ, ప్రేమ, జీవితంపట్ల, సమాజంపట్ల బాధ్యతల ఆవశ్యకతను తెలియజేస్తాయి.

### జక్కదొన

**రచన:** ఆర్.సి.కృష్ణస్వామిరాజు
**పేజీలు:** 166; **ధర:** రూ. 140
**ప్రచురణ:** అచ్చంగా తెలుగు ప్రచురణలు
**ప్రతులకు:** ప్రముఖ పుస్తక కేంద్రాలు
**ఫోన్:** 93936 62821

## బుక్ షెల్ఫ్

### చారల పిల్లి

**రచన:** వేంపల్లె షరీఫ్
**పేజీలు:** 152;
**ధర:** రూ. 190
**ప్రచురణ:** సూఫీ ప్రచురణలు
**ప్రతులకు:** విశాలాంధ్ర, అనేక, నవచేతన పుస్తక కేంద్రాలు
**ఫోన్:** 96034 29366



### దురస్తు (తెలంగాణ కథ 2022)



**సంపాదకులు:** సంగిశెట్టి శ్రీనివాస్, డా. వెల్దండి శ్రీధర్
**పేజీలు:** 156; **ధర:** 100
**ప్రచురణ:** సింగిడి– తెలంగాణ రచయితల సంఘం
**ప్రతులకు:** ప్రముఖ పుస్తక కేంద్రాలు
**ఫోన్:** 98492 20321

### సాహచర్య బంధం



**రచన:** పద్మా దాశరథి
**పేజీలు:** 162; **ధర:** రూ. 150
**ప్రచురణ:** జేవీ పబ్లికేషన్స్
**ప్రతులకు:**
**ఫోన్:** 85588 99478

## ఘనం.. పీవీ వనం



### నేచురల్ ఆస్పిరిన్!

నోరూరించే దానిమ్మ పండు అందరికీ తెలిసిందే. పూతకొచ్చిన కాలంలో దానిమ్మ పాద ఎంతో అందంగా ఉంటుంది. ఈ పండు ఎరుపు, పసుపు రంగులు మిళితమై ఆకర్షణీయంగా కనిపిస్తుంది. అనేక సంప్రదాయ ఆచారాల్లో, ఔషధాల్లో దానిమ్మ పండు వినియోగిస్తున్నారు. మత విశ్వాసాల్లో ఇది సంపదకు చిహ్నం. సీమంతం వేడుకలో గర్భిణిని ఆశీర్వదించే ముత్తైదువలు అయిదు రకాల పండ్లతో ఒడినింపుతారు. వాటిలో దానిమ్మ పండు మొదటిది.

ప్రాచీన కాలంలో నేటి ఇరాన్, ఉత్తర భారత భూభాగాల్లో దానిమ్మ పండేది. ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు విస్తరించిందీ చెట్టు. సమశీతోష్ణ వాతావరణంలో, వర్షపాతం తక్కువగా ఉండే ప్రాంతాల్లోనూ ఎదుగుతుంది. ప్రపంచంలో అయిదు వందల పేర్లతో దానిమ్మ చెట్లున్నాయి. పొద ఎత్తు, పూలు, కాయ పరిమాణం, రంగు, రుచిని బట్టి ఒకే రకమైన దానిమ్మకు అనేక పేర్లున్నాయి. ఇందులో గింజలు గట్టిగా ఉండేవి, మెత్తగా ఉండేవి, అతి పుల్లగా ఉండేవి, కెంపు, తెలుపు, లేత ఆకుపచ్చలో ఉండే రకరకాల దానిమ్మలు ఉన్నాయి. ఇవి 11 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత కంటే తక్కువ ఉష్ణోగ్రతను తట్టుకుని పెరుగుతాయి. మన దేశంలో దోల్కా, కంధారి, స్పానిష్ రూబీ, గణేష్, ఆలంది దానిమ్మ పండ్లు పండుతున్నాయి.

దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. శరీరంలోని కణాలను ధ్వంసం చేసే ఫ్రీరాడికల్స్ ప్రభావాన్ని ఇవి నివారిస్తాయి. దానిమ్మ రసానికి రక్తాన్ని పలుచన చేసే గుణం ఉంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. అందువల్ల రక్తనాళాల్లో సరఫరా వేగవంతమవుతుంది. గుండెపోటు ప్రమాదాన్ని నివారిస్తుంది. అందుకే దానిమ్మ ఫలాన్ని 'నేచురల్ ఆస్పిరిన్' అని పిలుస్తారు. రోజూ అర కప్పు దానిమ్మ రసం తాగితే గుండె జబ్బులు రావు. నొప్పులు తగ్గించడానికీ, దగ్గు, మూత్రాశయ వ్యాధులు, జీర్ణాశయ సమస్యలు, క్యాన్సర్ నివారణకు దానిమ్మ తోడ్పడుతుంది. ఆకలిని పుట్టిస్తుంది. పూలతో కూడా ఔషధాలను తయారు చేస్తారు. దానిమ్మ తొక్కను అద్దకం కుటీర పరిశ్రమల్లో రంగుల తయారీ కోసం ఉపయోగిస్తారు. దానిమ్మ కాయ, తొక్క నుంచి తీసిన ద్రావణం కీటక నాశినిగా ఉపయోగపడుతుంది.

**- ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, పీవీ కూతురు**

## అది ఎవరు?

(...13వ పేజీ తరువాయి)

### సమాధానం

ఒంటరిగా ఉన్నాడనుకొని క్రాంతిని చంపుదామని అతని రూమ్‌లోకి వెళ్లామనుకొన్న అశ్విన్ డోర్ తట్టాడు. అప్పటికే నాలుగున్నర గంటలు గడిచిపోవడంతో మందు ప్రభావం తగ్గి క్రాంతి మెలకువలోకి వచ్చి డోర్ తీస్తాడనుకొన్నాడు. అయితే, రుద్ర డోర్ తెరవడంతో కంగుతిన్నాడు. దీంతో ఏం చెప్పాలో తెలీక.. తన రూమ్ అనుకొని పొరపడ్డట్టు చెప్పాడు. ప్రతీ ఒక్కరికీ వేర్వేరు రూమ్‌లు ఇచ్చినప్పుడు వారి వారి రూమ్ తాళంచెవులు వారిదగ్గరే ఉంటాయి. పొరపాటుపడ్డా తన రూమ్ డోర్ తట్టాల్సిన అవసరంలేదు. ఇదే పాయింట్ రుద్ర పట్టుకొన్నాడు. సిటీలో హైడ్రోజన్ సైనేడ్ వాడేందుకు లైసెన్స్ ఉన్నవాళ్లలో అశ్విన్ కూడా ఉన్నాడు. దీంతో రుద్ర అనుమానం మరింత బలపడింది. తనదైన శైలిలో విచారిస్తే, తన చెల్లిని ప్రేమిస్తున్నాడనే వేరే కులానికి చెందిన ఆ కుర్రాడిని క్రాంతి ద్వారా హత్యచేయించినట్టు అశ్విన్ ఒప్పేసుకొన్నాడు. తన దగ్గరకొచ్చిన క్రాంతిని రెండు మూడు సెషన్లలోనే హిప్నొటైజ్ చేసేశాడు. కాగా తనకు తెలియకుండా జరిగిన ఈ హత్యలో క్రాంతి శిక్ష అనుభవించవద్దని భావించిన రుద్ర.. ఇందుకు సంబంధించిన లీగల్ రెమెడీస్‌ను వెతికే పనిలో పడ్డాడు.